01ATP18F_01ATP18F.qxd 18-11-2023 PM 10:57 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 19 నవంబర్ 2023 పేజీలు : 04

# రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనలపై సమీక్షించిన సిఎస్





రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు జిల్లాకలెక్టర్, అరుణ్‌బాబు, ఎస్పి మాధవ రెడ్డి, ఆర్.జె.రత్నాకర్ తదితరులు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్మ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది భగవాన్ సత్యసాయి బాబా డీమ్డ్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందకు పుట్టపర్తి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ద్రౌపది ముర్మ్మ ఈనెల 22న మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగుళూరునుండి భారత వాయు సేన విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడి నుండి ప్రశాంతినిలయం చేరుకొని శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్‌లర్నింగ్, 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నందున విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు సిఎస్‌తో మాట్లాడుతూ, రాష్ట్రపతి పర్యటనకు తీసుకుంటున్న ప్రోటోకాల్, నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు సిఎస్‌కు వివరించారు. అలాగే బందో బస్తు ఏర్పాట్లపై పోలీస్ డైరెక్టర్ జనరల్ కె.వి.రాజేంద్రనాథ్‌తో ఆయన సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్యఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న చర్యలను జిల్లాకలెక్టర్, ఎస్‌పిలతో కలిసి పర్యవేక్షించాలని డిఎంఇని ఆదేశించారు. పర్యటన ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందేలా చూడాలని రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రెడ్డిని ఆదేశించారు.ఇంకా సంబంధిత శాఖల పరంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై వీడియో సమావేశం ద్వారా పాల్గొన్న ఆయా శాఖల అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం పుట్టపర్తిలో రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలు విమానాశ్రయం,సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్,సాయిశ్రీనివాస్ అతిథి గృహం,సాయిశ్రీనివాస్ అతిథిగృహం తదితర ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌లు పరిశీలించారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలి





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 18 ప్రభాతవార్త**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స హాల్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం అమలు సంబంధించి నిర వ్రహించిన జిల్లా స్థాయి జాయింట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని డిఇఒ, డివిఇఒ, ఆర్ఐఒలు పాఠశాలల్లో బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. దీనిపై పాఠశాలలకు వెళ్లినప్పుడు బాలికలను పిలిపించి మాట్లాడాలని, ఎవరైనా ఇబ్బంది పెడుతున్నారా

మిగతా 2లో....

# పివికెకెలో ఘనంగా స్వాగతోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ పల్లె కిషోర్





డ్యాన్సులతో హోరెత్తిస్తున్న విద్యార్థులు

**అనంతపురం, నవంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం రుద్రంపేటలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం గనంగా స్వాగతోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి విద్యార్థికి నిరంతరం జ్ఞాన సముపార్జన ఆవశ్యకమని, దీని కోసం ఇంటర్నెట్‌ను ఒక గొప్ప అవకాశంగా భావించి ఆన్‌లైన్ ద్వారా తమ ప్రతిభాపాటవాలను ఎంతగానో మెరుగుపరుచుకోవాలని అన్నారు. నూతన సాంకేతికతను వినోదంతో పాటు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవడడానికి కూడా వినియోగించుకోవాలని అన్నారు. వీటితో పాటు విద్యార్థి దశలోనే చక్కని నడవడికలు నేర్చుకోవాలన్నారు. ఆ కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమకంటూ ఒక లక్ష్యం పెట్టుకోవాలన్నారు. విద్య సమాజానికి ఏ విధంగా ఉపయోగపడగలదోనన్న కోణంలో ఆలోచన చేస్తున్నామని, అలాంటి ఆలోచనలతో అనేక రకాలైన గొప్ప ఆవిష్కరణలు ఉద్భవించాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాన్సులతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి సింధుర, యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, పివికెకె ఐటి ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర ప్రసాద్, ఏవో మనోహర్‌రెడ్డి, డిప్లమా ప్రిన్సిపాల్ వైభవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ గుడికట్ల సంబరాలు

## - కురుబలు సత్తా చాటేందుకు సన్నాహాలు- టికెట్లు ఆశించే టిడిపి, వైసీపీ నేతలు పోటాపోటీగా ప్రయత్నాలు



కొత్తూరు జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకర్ నారాయణ, రాజహంస శ్రీనివాసులు, శివబాల తదితరులు

**అనంతపురం, నవంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే ఎన్నికల్లో శాసనసభ, లోక్ సభ, ఇతర నామినేటెడ్ పదవులు ఆశించే కురువ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ, టీడీపీ నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆదివారం అనంతపురం నగరంలో జరిగే గుడిగట్ల సంబరాలను విజయవంతం చేసేందుకు, కురుబల మనసును దోచేందుకు పెద్ద ఎత్తున సన్నా మాలు చేస్తున్నారు. పోటాపోటీగా ఏర్పాట్లను పర్య వేక్షిస్తున్నారు. నగరంలోని ప్రధాన రహదారులు ఇరు వైపులా ప్లెక్సీలు కట్టేందుకు కూడా పోటీ పడు తునా న్రరు. నాలుగైదు నెలల్లో ఎన్నికలు వస్తున్న నేప థ్యంలో గుడిగట్ల సంబరాల ఏర్పాట్లు నగరంలో చూస్తే అప్పుడే ఎన్నికలు వచ్చాయని రీతిలో కనిపిస్తున్నాయి. జిల్లా కురుబ సంఘం, రాష్ట్ర కురుబ సంఘం నేతల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో ఉత్సవాలు జరగనున్నాయి. భక్తి శ్రద్ధతో గుడిగట్ల సంబరాలను నిర్వహించాలని నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి అనంతపురం నగరంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించాలని, అంబరాన్ని అంటే విధంగా సంబరాలు చేసుకోవాలని నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా కురుబ సంఘం నేతలు కీలకంగా వ్యవ హరిస్తున్నారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్‌సిపి లోనూ, తెలుగుదేశంపార్టీలోనూ కీలకంగా ఉన్న కురుబ నేతలు, ప్రజా ప్రతినిధులు కూడా ఏర్పాట్ల లో నిమగ్నం కావడం, ఉత్సవాలకు హాజరవుతూ ఉండడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం కేంద్రంలో కురుబ సామాజిక వర్గం భారీ ఎత్తున చేపడుతున్న గుడికట్ల సంబరాలు వెనుక రాజకీయ కొన ఉందని స్పష్టమవుతుంది. దాదాపు 50 సంవత్సరాల తర్వాత గుడికట్ల సంబరాలు నిర్వహిస్తున్నామని ఆ సంఘం నేతలు ప్రకటిస్తున్నారు. అయితే ఎన్నికల సీజన్ ప్రారంభమైన తరుణంలో చేపడుతున్నటువంటి ఈ ఆధ్యాత్మిక బృహత్తర కార్యక్రమం వెనుక కురుబ సామాజిక వర్గ బల నిరూపణ జరుగుతోందా అన్న ప్రశ్నలకు తావిస్తోంది. గతంలో ఏదైనా కార్యక్రమాలు జరిగితే కేవలం సంఘం నేతలు మాత్రమే ప్రధానంగా పాల్గొనేవారు. రాజకీయ నేతలు పెద్ద ప్రాధాన్యం ఇచ్చేవారు కాదు. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సామాజిక వర్గం ప్రజలను ఒక దగ్గరకు చేర్చేందుకు ఈ గుడికట్ల సంబరాలు తోడ్పడుతుందా అన్నది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సామాజిక వర్గాల కోణంలో చూస్తే కురుబ సామాజిక వర్గం కూడా తనదైన సంఖ్యా బలాన్ని కలిగి ఉంది. వైసీపీ, టిడిపిలో ఉన్న కొందరు ముఖ్య కురుబ సామాజిక వర్గం నాయకులు పరిశీలిస్తే.. ఎన్నికల బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. మొదటగా వైసీపీ పార్టీలో పరిశీలిసేస్త.. జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ కళ్యాణదుర్గం స్థానాన్ని, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పెనుకొండ స్థానాన్ని, ఎంపి గోరంట్ల మాధవ్ హిందూపురం ఎంపి స్థానాన్ని, రాష్ట్ర కురుబ సంఘం

మిగతా 2లో....



నగరంలో పలు చోట్ల ఉత్సవాల ఫ్లెక్సీలు

# సాయినామస్మరణతో పులకిస్తున్న పుట్టపర్తి

## -వేణుగోపాలస్వామి రథోత్సవంతో వైభవోపేతంగా ప్రారంభమైన జయంతి ఉత్సవాలు
## -భారీగా తరలివచ్చిన సాయిభక్తులు -అలకరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు





**పుట్టపర్తిరూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త**

సాయి నామస్మరణతో పుట్టపర్తి పులకించింది. ప్రపంచ ఆధ్యాత్మి క్షేత్రమైన పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి వేడుకలు శనివారం వేణుగోపాల స్వామి స్వామి రథోత్సవంతో వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ రథోత్సవానికి భక్తులు వేలాదిగా

మిగతా 2లో....




# నేడు ఎల్ఇడి స్క్రీన్‌పై క్రికెట్ ఫైనల్

## -ఫ్యాన్స్‌కు వైసిపి ఇన్‌చార్జ్ శుభవార్త

**హిందూపురం, నవంబర్ 18 ప్రభాతవార్త**

ఆదివారం వన్డే ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మా ్యచ్‌లో భారత్ - ఆస్ట్రేలియా జట్లు తలపడుతున్న సందర్భంగా క్రికెట్ అభిమానులకు వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు శుభవార్త చెప్పారు. స్థానిక ఎంజిఎం క్రీడామైదనాంలో క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని అభిమానులు వీక్షించేందుకు భారీ ఎల్ఇడి స్ట్రీన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంట నుండి లైవ్ మ్యాచ్ వీక్షణకు క్రికెట్ అభిమానులు, యువత, పుర ప్రజలు హాజరు కావాలని వైసిపి ఇన్‌చార్జ్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# సొంత గ్రామానికి రోడ్డు వేయించుకోలేని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

- మాటలు కోటలు దాటుతాయి.. చేతలు మీ ఊరి పొలిమేరకు చేరలేదు
- కాంట్రాక్టుల మీద ఉన్న శ్రద్ధ పనుల మీద లేదు
- పరిటాల కుటుంబాన్ని విమర్శించడం మానేసి.. ఉన్న నాలుగు నెలలైనా పని చెయ్
- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరుపై నిప్పులు చెరిగిన పరిటాల సునీత
- రోడ్ల దుస్థితిపై టిడిపి జనసేన సంయుక్త నిరసనలు

**రాప్తాడు, నవంబర్ 18 ప్రభాతవార్త**

సొంత గ్రామానికి రోడ్లు వేయించుకోలేని దద్దమ్మ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గంలో ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు టిడిపి జనసేన సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం నుంచి తగరకుంట రగామానికి వెళ్లే రోడ్డును ఇరు పార్టీల నాయకులు పరిశీలించారు. అనంతరం భోగినేపల్లి పాలచర్ల, తగరకుంట గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్లపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వై ఎపి హేట్స్ జగన్ అనే బోర్డు పెట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్

మిగతా 2లో....

# దమ్ముగా ఓట్లు అడుగుతున్న ఒకే ఒక నాయకుడు



రైతు భరోసా కేంద్రం భవనంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- నావల్ల సాయం పొందింటేనే ఓటేయండి అని జగన్‌మోహన్‌రెడ్డి అడుగడుతున్నారు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, నవంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి చెప్పలేని విధంగా నావల్ల సాయం పొందింటేనే నాకు ఓటేయండి అంటూ అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. నిజాయితీగా పేదలు, మహిళలు, రైతులు, బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పక్షాన నిలబడి దాదాపు 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసి ఆదుకున్నారు. కాబట్టే అంత దమ్ముగా చెబుతున్నారు. శనివారం రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రెడ్డి కమ్యునిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గంగమ్మ ఆలయ అభివృద్ధికి 50వేలు విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే సొంత నిధులు 40 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రంలో ఏ రంగంలో చూసినా నిజాయితీగా పనులు చేసిన ప్రభుత్వం కనిపిస్తోంది. ప్రజల ప్రేమికుడైన జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న నేను నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టా, పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చా. దాదాపు 3వేల ఉచితంగా బోర్లు వేసి

మిగతా 2లో....

02ATP27_02ATP27.qxd 18-11-2023 PM 10:57 Page 1



## నూతన కమిటీల ఏర్పాటు

శెట్టూరు, నవంబర్ 18 ప్రభాతవార్త



నూతన కమిటీల ఏర్పాటు

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్న ఆదేశాల మేరకు.. గ్రామ కమిటీతోనే మాదిగల సమస్యలు, కమిటీ బలోపేతం భవిష్యత్తు తరాల ఉద్యమం కోసం మాదిగల రాజకీయంగా అణచివేయబడుతున్నారు. అన్ని సమస్యలకు పరిష్కార మార్గం మాదిగల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బ్రహ్మయ్య మాదిగ పిలుపు మేరకు రాష్ట్రంలోనే అన్ని జిల్లాల తాలూకాలలో గ్రామ కమిటీల నియామకం కోసం శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకాలోని శెట్టూరు మండలంలో శెట్టూరు మండల మండలంలోని ఐదుకల్లు గ్రామకమిటీ అధ్యక్షునిగా హరిజన వన్నూరు స్వామి ఉపాధ్యక్షులుగా రమేష్ యాటకల్లు గ్రామ కమిటీ అధ్యక్షులు బ్రహ్మయ్య ఉపాధ్యక్షుడు హెచ్.తిమ్మన్న, చిన్నంపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు కుళ్లాయప్ప, ఉపాధ్యక్షుడు నరసింహులును శెట్టూరు మ ఒడల అధ్యక్షులు తిప్పేస్వామి ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి, తాలూకా నాయకులు అనుపల్లి రామన్న, ఐదు కల్లు నాగార్జున, రామమూర్తి కృష్ణాపురం బాబు కనుకూరు శివ, శెట్టూరు నారాయణ శెట్టూరు మండల గౌరవ అధ్యక్షుడు అనపల్లి మారన్న తదితరులు పాల్గొన్నారు.

## 56వ గ్రంథాలయ వారోత్సవాలు

శెట్టూరు, నవంబర్ 18 ప్రభాతవార్త



చిత్రలేఖనం పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు మండల గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినిలకు చిత్రలేఖనం పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి చివరి రోజున బహుమతులు గ్రంథాలయ దగ్గర అందజేస్తామని స్థానిక గ్రంథాలయంలో పనిచేస్తున్నటువంటి పి.రజిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు

బ్రహ్మసముద్రం నవంబర్ 18 ప్రభాతవార్త,



వాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో లైబ్రేరియన్ ఎర్రిస్వామి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన మెదలగు పోటీలను నిర్వహించారు. అనంతరం లైబ్రేరియన్ మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు హనుమంతరెడ్డి, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## ఘనంగా బాలలహక్కు వారోత్సవాలు

బ్రహ్మసముద్రం నవంబర్ 18 ప్రభాతవార్త,



కార్యక్రమంలో మాట్లాడుతున్న యంఈఓ క్రిష్ణానాయక్

మండలంలోని డాక్టర్ బి అర్ అంబెద్కర్ గురుకుల పాఠశాలలో బాలల హక్కు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులనుండి తమనుతాము ఎలా రక్షించుకోవాలి అన్నాదానిపై అర్‌డీటి సెక్టార్ టీం లీడర్ అదినారాయణ విధ్యార్థులకు వివరించారు. అనంతరం యంఈఓ క్రిష్ణానాయక్ మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి బాల్యంనుండే వారిరక్షణపై దృష్టి సారించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఐసిడీయస్ సూపర్‌వైజర్ కాశింబి మాట్లాడుతూ త్రిఒక్కరు మీ భవిష్యత్తును మీరే మార్చుకోవాలని బాల్యవివాహాలను అరికట్టడంలో మీవంతు కృషిమీరుచేయాలని అన్నారు. అనంతరం బాలలపై జరుగుతున్న అగాయిత్యాలపై నృత్యరూపంలో విధ్యార్థులకు వివరించి కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి టీచర్‌లు, విద్యార్థులు, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు

## గ్రామీణరోడ్ల పరిస్థితి వైసీపి ప్రభుత్వంకు, మంత్రికి కనపడదా -ఉమా

బ్రహ్మసముద్రం నవంబర్ 18 ప్రభాతవార్త,



రోడ్లను సెల్ఫీ తీసిచూపుతున్న దృశ్యం

వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు దౌర్జన్యాలు, దోచుకోని దాచుకోవడం తప్పా గ్రామీణ రోడ్లను పట్టించుకొన్న పాపాన పోలేదని కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, జనసేనా కార్యకర్తలు అన్నారు. మండంలోని ముప్పలకుంట సమీపంలో రోడ్ల పరిస్థితిపై మండిపడిన ఉమా వైసీపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు గ్రామీణరోడ్లను పట్టించుకోకుండా ప్రజలను కంకరమయమైన గుంతలు పడిన రోడ్లపై ప్రజలు తిరుగుతున్నా పట్టిచుకోకుండా దోచుకో దాచుకో అన్న పాలన నడుస్తుందని అన్నారు. మంత్రిగారైన అప్పటి ఎంయల్ఎ 2020లో పోలేపల్లి నుండి భైరవానితిప్ప వరకు 2 కిలోమీటర్ల రోడ్డుకు శంకుస్థాపన చేసి 3 సంవత్సరాలు దాటినా దానిని పూర్తిచేయలేదని మండిపడ్డారు. గ్రామీణప్రాంతాలలో ప్రజలు ఎక్కడికైనా వెళ్ళాలంటే నరకం అనుభవిస్తున్నారని అన్నారు. మంత్రిగారికి ఇసుక దోచుకోవడంలో వున్న శ్రద్ధ గ్రామీన రోడ్లపై లేదని అన్నారు, తెదేపా, జనసేన కార్యకర్తలు రోడ్లదుస్థితిపై ప్లకార్డులతో నిరసన తెలిసి సెల్ఫీ పోటోలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేనా కార్యకర్తలు పెద్దఎత్తున పాగ్గోన్నారు.

## అసెంబ్లీ కో కన్వీనర్‌గా వెంకటశివప్ప

లేపాక్షి, నవంబర్ 18 ప్రభాతవార్త



అసెంబ్లీ కో కన్వీనర్ వెంకటశివప్ప

భారతీయ జనతాపార్టీ హిందూపురం అసెంబ్లీ కో కన్వీనర్‌గా లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామానికి చెందిన వెంకటశివప్పను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి అసెంబ్లీ కో కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు. అసెంబ్లీలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు.

## విజ్ఞాన భాండాగారం గ్రంథాలయం

- విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని ఉష పిలుపు..

డి.హీరేహాళ్, నవంబర్ 18 ప్రభాతవార్త:



విద్యార్థులతో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి..

మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి, ఉపాధ్యాయ బృందం తో కలిసి గ్రంథా లయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలు ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినులను రెండు బాగాలుగా విభజించి వారి సామర్థ్యాన్ని బట్టి వ్యాసరచన పోలీలఉ నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ వరకు జరుగునున్న గంథాలయ వారోత్సవాలు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆమె సూచించారు. విద్యార్థులఉ గ్రంథాలయాలను ఉపయోగించుకుని తమ జ్ఞాన సామర్థ్యాన్ని పెంచుకుంటూ తమ విద్యాబ్యాలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె అభిలాషించారు. గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం విద్యార్థులకు ఎంతో లాభదాయకమని ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సమగ్రమైన ఓటర్ల జాబితాను తయారు చేయండి...

రాయదుర్గం రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి..

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ల జాబితా సమగ్రంగా తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తరుణకుమారి సూచించారు. శనివారం రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఓటర్ల జాబితాలో ఉన్న లోటుపాట్లను సరిచేసి డిలిషన్లు, తప్పులు, వలసలు, వివాహం చేసుకుని వెళ్లిన మహిళల జాబితాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గత 15రోజుల క్రితం తాము బిఎల్ఓలకు ఓటర్ల జాబితా తప్పుపై ఫిర్యాదు చేశామని, అలాగే కార్యాలయంలో కూడా మేము రిటన్‌గా ఫిర్యాదు చేశామని, అయినా ఎటువంటి మూర్పులు, చేర్పులు లేకుండా ముందు మాదిరిగానే అదే జాబితా వచ్చిందని, ఎన్నికలు దగ్గరపడుతున్నాయని, అయినా కూడా మీరు చూస్తాం, చేస్తామనడం సరికాదని, ఇలా అయితే జాబితా ఎలా తయూరుఅవుతుందని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించిన ఆమె మాట్లాడుతూ గ్రామ, వార్డులో బిఎల్ఓలు వస్తున్నప్పుడు మీ పార్టీ నుండి బిఎల్ఏ పంపితే వారు తో పాటు జాబితా లోటుపాట్లను సరిచేసేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలలో కణేకల్లు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, హీరేహాళ్, రాయదుర్గం రూరల్, రాయదుర్గం ఎన్నికల తహసీల్దార్లు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జగన్ ప్రభుత్వం

లేపాక్షి, నవంబర్ 18 ప్రభాతవార్త



డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి యువమోర్చా

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందచేస్తున్నట్లు స్టిక్కర్లు అతికించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బిజెపి యువ మోర్చా మండలాధ్యక్షులు రాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో యువమోర్చా నాయకులు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రధాని నరేంద్రమోడి దేశవ్యాప్తంగా ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. నాటి నుండి మరో ఐదు సంవత్సరాల కాలం పాటు ఉచిత బియ్యం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమల చేయడం జరుగుతోందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ట్రక్కులను కొనుగోలు చేసి కేంద్రం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందచేయడం జరుగుతోందన్నారు. ట్రక్కులపై కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు ఫోటో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం జరుగుతోందన్నారు. డిసెంబర్ 3వతేదీలోపు బియ్యం వాహనంపై ప్రధాని నరే ంద్రమోడి ఫోటో అతికించాలని లేనిపక్షంలో బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ వాహనంపై నరేంద్రమోడి ఫోటోను అతికిస్తామన్నారు. అనంతరం లేపాక్షి డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బద్రి, ప్రధాన కార్యదర్శులు నరసింహమూర్తి, శివ దత్తరెడ్డి, బిజెవైఎం ఉపాధ్యక్షులు అమర్నాథ్, శంకర్, కొడిపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో బాలల హక్కుల వారోత్సవాలు

లేపాక్షి, నవంబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కస్తూరిబా ఎస్ఓ నీలిమ

మండల కేంద్రం లోని కసూర్తిబా విద్యాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బాలికల హక్కులు విధులను వివరించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ, విద్యాలయ ప్రత్యేక అధికారి నీలిమ మాట్లాడుతూ బాలికలు స్వతంత్రతకు భంగం కలిగించే కార్యక్రమాలను ఎవరు చేసినా ఎదిరించాలని వారికి సూచించారు. చిన్న వయసులో వివాహాలు చేస్తే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు తెలియచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి వరకు చదువుకునేందుకు అవసరమైన పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వతంత్రంగా జీవనం కొనసాగించేందుకు ప్రతి విద్యార్థినీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20న వనభోజనాలు

హిందూపురం టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 20వతేదీన బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బలిజ సంఘం నాయకులు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని లక్ష్మీపురం బాలాజీ మందిరం వద్ద వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న బలిజ కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రాయల్ గోపాల్, వెంకటరాముడు, విజయ్, నారాయణస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శిశు మరణాల నివారణపై అవగాహన

హిందూపురం టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డాక్టర్ కేశవులు

నవజాత శిశు మరణాల నివారణపై శనివారం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేశవులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వ కుటుంబాల మంత్రిత్వశాఖ చిన్న పిల్లల విభాగం నవంబర్ 15 నుండి 21వతేదీ వరకు నవజాత శిశు పరిరక్షణ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. నవజాత శిశువులను సంరక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారోత్సవాల్లో ఆయన తెలియచేశారు.

## పాదయాత్ర ప్రారంభం

హిందూపురం, నవంబర్ 18 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం నుండి ప్రతి ఏటా నిర్వహించే పాదయాత్ర ఈ ఏడాది యదావిధిగా శనివారం ప్రారంభమైంది. తొలుత పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రను పలువురు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణం నుండి 400 మంది భక్త బృందం తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో అంబికా లక్ష్మినారాయణ, భాస్కర్ (బాచి), డిఇ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం ప్రారంభం

హిందూపురం టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరులోరోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నుండి మాలదారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్నదాన ప్రసాదాలను వడ్డించారు. హిందూపురం పరిసర ప్రాంతాల్లోని మాలదారణ భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నదాన కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఇ రమేష్ గురుస్వామి రవి ఠాగూర్ భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

చిలమత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త



వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు జెడ్‌పిహైస్కూల్‌ని విద్యార్థులకు శనివారం వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 20వతేదీన బహుమతులు అందచేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఘు, రత్నమ్మ, ఎర్రిస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్ముగా ఓట్లు అడుగుతున్న ఒకే ఒక నాయకుడు

**మొదటిపేజి తరువాయి...** కార్యక్రమం చేపడుతున్నా, మహిళా పాడి రైతుల అభివృద్ధికోసం రూ.20 కోట్లతో అమ్మ డెయిరీ ఏర్పాటు చేశా, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు.

**పట్టించుకోని పరిటాల కుటుంబం.. ఎమ్మెల్యే సొంత నిధులతో రోడ్డు**



బండమీదపల్లి ప్రధాన రహదారిని 40 ఏళ్లుగా పాలకులు పట్టించుకోలేదు. పరిటాల సునీత మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి కూడా విస్మరించింది. అలాంటి రోడ్డును ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన సొంత నిధులతో ఈ రోజు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని బండమీదపల్లి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశాం. పది రోజుల్లో ఈ రోడ్డు పూర్తి కానుందని చెప్పారు. 12 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం కూడా పూర్తికానుంది. జగనన్న సంక్షేమం మళ్లీ రావాలని, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని 30 వేల మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మ ఒడల నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సొంత గ్రామానికి రోడ్డు వేయించుకోలేని దద్దమ్మ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

**మొదటిపేజి తరువాయి...** సాకే పవన్‌కుమార్ ఇతర తేదేపా, జనసేన నాయకులు పెద్దఎత్తునపాల్గొన్నారు. రోడ్డుమార్గంలో వెళ్తున్న వాహనదారులు, గ్రామస్తులతో పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ ఈ రోడ్ల వలస తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నాలుగేళ్లుగా నరకం అంటే ఏంటో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడైనా వైసీపీ వచ్చాక ఒక్క కొత్త రోడ్డు అయినా వేశారా అని నిలదీశారు. గతంలో తాము ఎక్కడ పనులు వదిలేశామో.. నేటికీ అదే పరిస్థితి ఉందని ఆమె విమర్శించారు. ఈ రోడ్డు మార్గంలో సుమారు 60 కోట్లతో పనులు చేపట్టిన ప్రకాష్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికే మ ఉగ్గురు కాంట్రాక్టర్లు మారారని, బిల్లులు చెల్లించకపోవడంతో ఎవరు పనులు చేయడం లేదన్నారు. ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్న వేళ అక్కడక్కడ పనులు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి డబ్బు మీద ఉన్న శ్రద్ధ పనులు చేయటం మీద లేదన్నారు. నాలుగేళ్లుగా ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వందలాది వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సునీత అన్నారు. నీ సొంత గ్రామానికి వెళ్లే దారి విషయంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉన్నావంటే ఇక నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ రోడ్డు పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం ఉంటే సీఎం జగన్ వద్దకు వెళ్లి ఎందుకు నిధులు అడగడం లేదని ఆమె ప్రశ్నించారు. పరిటాల కుటుంబాన్ని విమర్శించే సమయాన్ని దీనిపై దృష్టి పెట్టి ఉంటే ఇప్పటికే రోడ్డు పూర్తయి ఉండేదన్నారు. ఎమ్మెల్యే మాటలు చూస్తే కోటలు దాటుతుంటాయని కానీ పనులు మాత్రం జరగవన్నారు. ఆయనకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ నాలుగు నెలల్లో అయినా రోడ్డు పూర్తి చేయాలని సవాల్ విసిరారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**మొదటిపేజి తరువాయి...** అడిగి తెలుసుకోవాలని బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు వారి ఫోన్ నెంబర్ ఇచ్చి భరోసా కల్పించాలన్నారు. ఎంటిపి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసి వారం రోజుల్లో నివేదికలను అందించాలన్నారు. ఈ నెలాఖరులోపు జిల్లాకు సరిహద్దులో వున్నటువంటి కర్ణాటక ప్రాంతాల అధికారులతో లింగ నిర్ధారణ వివారణ కోసం సమావేశాన్ని నిర్వహించాలన్నారు. సేవ్ గర్ల్ చైల్డ్‌పై కిందిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం రూరల్, గుంతకల్లు రూరల్, శెట్టూరు, తదితర మండలాల్లో బాలికల నిష్పత్తి తక్కువగా వుందని మండల స్థాయిలో సమాన స్థాయిలో లింగ నిష్పత్తి వచ్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 9 నుండి ఈ నెల 17వతేదీ వరకు వచ్చిన క్లీనిక్‌లు, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, రెన్యువల్‌లకు సంబంధించి మళ్లీ తనిఖీలు చేసి నివేదికలు అందించాలన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా అల్ట్రా సౌండ్ కేంద్రాలు ఏర్పాటు కాకుండా చూసుకోవాలని, అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద య, మెడికల్, అండ్ హెల్త్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థలతో కలిసికట్టుగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. నాలుగు రోజులకు పైగా ఎవరైనా బాలికలు పాఠశాలకు రాకపోతే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు ఎందుకు పాఠశాలకు రాలేదో కనుక్కోవాలన్నారు. డ్రాపౌట్‌లపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర యంలో రూపొందించిన సమగ్ర బాలల పరిరక్షణ పథకం కింద బడిబాట పడదాం, బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం, పిల్లల పట్ల స్నేహ పూరిత ప్రజా పరిపాలన, తదితర పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు జడ్జి టి.హరిత, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డిఐఓ యుగంధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఇఓ నాగరాజ్, మెప్మా పిడి విజయలక్ష్మి, డిప్యూటి మాస్ మీడియా ఆఫీసర్లు ఉమాపతి, నాగరాజు, రెడ్స్ సంస్థ భానుజా, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ గుడికట్ల సంబరాలు



ఏర్పాట్ల గురించి చర్చిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ తదితరులు

**మొదటిపేజి తరువాయి...** కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప ఏదో ఒక ఎంపి స్థానాన్ని వైసీపీ తరపున ఆశిస్తున్నట్లు ప్రధానంగా చర్చ నడుస్తోంది. పెనుకొండ ఎమ్మెల్యేను, హిందూపురం ఎంపి స్థానానికి వైసీపీ అధిష్టానం పంపాలని ఆలోచన చేస్తోందని కూడా చర్చ. ఈ విధంగా వైసీపీలో పలువురు కురుబ నాయకులు లోక్‌సభ, శాసనసభతోపాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఇదే విధంగా తెలుగుదేశంపార్టీలో ఉన్న కురుబ సామాజిక వర్గం నాయకులు శాసనసభ, లోక్‌సభ స్థానంపైన కన్నేశారు. టిడిపిలో కురువ సామాజిక వర్గం నాయకులను పరిశీలిస్తే సత్యసాయిజిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, పెనుకొండ సీటును ఆశిస్తున్నాడు. ముఖ్య నాయకులు ఆయన పేరుని ప్రతిపాదిస్తున్నారు. అయితే పెనుకొండ స్థానాన్ని టిడిపిలో తమకు కేటాయించాలని మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సబితా గట్టిగా ప్రయత్నిస్తుంది. కురువ సామాజిక వర్గానికి చెందిన సబిత కూడా పెనుకొండ స్థానాన్ని ఆశిస్తూ ఉండడంతో టిడిపి అధిష్టానం ఎవరికి కేటాయిస్తుందో అన్నది ఆసక్తికరంగా ఉంది. హిందూపురం ఎంపి స్థానానికి టిడిపి తరపున యావ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు గుండుమల తిప్పేస్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. టిడిపిలో మహిళ నాయకురాలు శివబాల, నాగరాజు, లాంటి పలువురు నాయకులు కురుభ సామాజిక వర్గంకు చెందిన పలు పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే ఎంపి టికెట్లు కూడా ఆశిస్తున్నారు. టిడిపి తరపున అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా జిల్లా కురువ సంఘం అధ్యక్షులుగా ఉన్న రా జహంస శ్రీనివాసులు పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆర్థిక వనరులు మెండుగా ఉన్న రాజహంస శ్రీనివాసులు పేరును కొందరు ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నేతలు ప్రతిపాదిస్తూ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు చర్చ సాగుతోంది. సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నో ఏళ్లు పని చేసే ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉండి ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కమిటీలో ఉన్న కురుబ సామాజిక వర్గానికి చెందిన డి.జగదీష్ కూడా వచ్చే ఎన్నికల్లో సిపిఐ తరపున పోటీ చేయాలనే ఉన్నారు. ఈ విధదంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన వివిధ పార్టీలో ఉన్న నేతలు వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే గుడికట్ల ఉత్సవాల్లో రాజకీయ కోణం దాగి ఉందని, ఉత్సవాలు భారీ ఎత్తున జరుగుతున్నందున ఎన్నికల వాతావరణం నెలకొందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మాజీ మంత్రి వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అనంతపురంలోని జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ అధికారులతో చర్చించారు. టిడిపి నేతలు బి.కె.పార్థసారధి, మహిళా నాయకురాలు శివ బాల తదితరులు ఇది వరకే ఈ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించారు. జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, రాష్ట్ర కురువ సంఘం నాయకులు బోరంపల్లి ఆంజినేయులు తదితరులు గుడికట్ల ఉత్సవాలను కురుబల సత్తాను చాటే విధంగా నిర్వహించాలని సన్నాహాలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## సాయినామస్మరణతో పులకిస్తున్న పుట్టపర్తి




**మొదటిపేజి తరువాయి...** తరలిరావడంతో పుట్టపర్తి పురవీధులు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు, బాబా భక్తులు సాయినామ్మరణ చేసుకుంటూ వేణుగోపాల స్వామి రథాన్ని లాగడం జరిగింది. ఈ రథోత్సవం ప్రారంభంతో పుట్టపర్తి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం 09:20 గంటలకు పెదవెంకమరాజు కల్యాణమండపం నుండి రథాని న్ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలతో తోపాటు పెద్ద ఎత్తున బాబా భక్తులు, సేవాదళ్ సభ్యులు రథాన్ని లాగుతూ ఉత్తర గోపురం వద్దకు తీసుకొని వచ్చారు. ప్రశాంతి నిలయం నుండి సీతారాములు, వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువుతీర్చారు. పట్టణ ప్రధాన వీధిలో రథోత్సవం సాగుతుండగా, ఇరువైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున పూలుచల్లి మొక్కులు తీర్చుకున్నారు. రథం ఉందు గరాటా నృత్యాలు, కీలు గుర్రాలు, గురువయ్యలు, కోలాటం, నెమలినృత్యం, బాలవికాస్ మరియు సాయిగీత పాఠశాల విద్యార్థులు, శ్రీకృష్ణగోపికల వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 11:30 గంటలకు రథయాత్ర హనుమాన్ సర్కిల్‌లో పాత మందిరానికి చేరుకోగా, వేద పండితులు నిర్వహించిన మహామంగళ హారతితో రథోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి, మాతాంగి తిప్పన్న, నాయకులు నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, సిఐ కొండారెడ్డి, కోటా సత్యం, సేవా సంస్థల రాష్ట్ర కో ఆర్డినేటర్లు కోటేశ్వర రావు, లక్ష్మణరావు, చలం, మొదలగు అధికారులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం

సాయికుల్వంత్ సభామండపంలో సత్యసాయిమహాసమాధిని శోభాయమానంగా తీర్చిదిద్ది ఘనంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఒకే వేదికపై సత్యసాయి, సత్యనారాయణ స్వామి, సీతారాములు, వేణుగోపాల స్వామి విగ్రహాలను ఉంచి భక్తిశ్రద్ధలతో చేసిన ఈ సత్యనారాయణ వ్రతంగా భక్తులకు నేత్రానందభరితమైంది.

03ATP18_03ATP18.qxd 18-11-2023 PM 10:26 Page 1



## ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు



ఎమ్మెల్సీతో అపుస్మా నాయకులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్సీలకు జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కడపలో ఎమ్మెల్సీని నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపు, రెన్యూవల్స్ ఆన్‌లైన్ విధానంలో కాకుండా, పూర్వ పద్ధతిలోనే ఆఫ్ లైన్ విధానం, అనుమతి విషయంలో ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పటికే 3 సంవత్సరాలపాటు గుర్తింపు పొందిన పాఠశాలల గుర్తింపును 3 నుంచి 8 ఏళ్లకు పొడిగించడంలోనూ, ఓపెనింగ్ పర్మిషన్, చలాన విషయంలోను, ఫైల్స్ సబ్మిట్ చెయ్యడానికి గడువు పొడిగింపుకు ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, కల్పలత రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు ఎంతో కృషి చేశారని, అందుకై ఎమ్మెల్సీలకు అపుస్మా ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు, అనంతపురం జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వరదరాజులు, గుంతకల్లు నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, రంగేశ్వర్‌రెడ్డి, కేశవ పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఆర్జెడికి వినతి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**



ఆర్జెడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ కడప ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు కార్యాలయంలో శనివారం ఆర్జెడి యం.వెంకటకృష్ణారెడ్డిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డిలు కలిసి ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ మొదటి సారి మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న లెక్చరర్స్‌కి ప్రిన్సిపాల్‌గా పదోన్నతులు, కల్పించి, మోడల్ స్కూల్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారన్నారని అభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర వైఎస్ఆర్ కడప రీజనల్ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులు సర్వీస్ మ్యాటర్ సమస్యలు, తరగతులు మెర్జ్ అయిన హై స్కూల్‌కి అవసరమైన పాఠశాలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడానికి డిఇఓలకు సూచనలు ఇవ్వాలని కోరారు.

## బడ్జెట్ ప్రతిపాదనలు పంపించండి

- సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్‌రావు ఆదేశం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏపిసి వరప్రసాద్‌రావు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో శనివారం పాఠశాలల అభివృద్ధికి కావాల్సిన బడ్జెట్‌పై ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్ రావు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని అన్ని పాఠశాలల అభివృద్ధికి కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలు మొదట పాఠశాల స్థాయిలో ఆ తర్వాత కాంప్లెక్స్ స్థాయిలో, ఆ తర్వాత మండల స్థాయిలో మండల కమిటీ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలను షెడ్యూల్ ప్రకారంగా ఒక వారంలో జిల్లా కేంద్రానికి నాలుగు సార్లు క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని కోరారు. మండల స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా జిల్లా ప్రతిపాదనలను తయారు చేసి రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు. మన జిల్లా నుంచి వెళ్లే ప్రతిపాదనలు ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా ఉండేలా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్, విద్యాశాఖ సిబ్బంది, ఎంఈఓ–2లు హెచ్‌ఎంలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతన ఖనిజాన్వేషణకు కృషి చేస్తున్నాం

-జిల్లా భూగర్భగనులశాఖ అధికారి వై.నాగయ్య

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**



జిల్లాలో నూతన ఖనిజాలను అన్వేషించి ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూర్చడానికి తమ శాఖ పరిధిలో కృషి చేస్తున్నట్లు జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి వై.నాగయ్య తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఆగస్టు చివరికి గనుల లీజు తీసుకున్న లబ్దిదారుల గడువు ముగిసిందని ప్రభుత్వం నిర్దేశించిన లీజు చెల్లించిన గనుల లీజుదారులకు మాత్రమే లీజు గడువు పొడిగింపు చేశామన్నారు. గనుల వేలముకు సంబంధించి ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఏజెన్సీ అందించే ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 179 కేసులుపెట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు 43 లక్షల 35 వేల ఆదాయాన్ని గడించామని ఆయన తెలిపారు.

## ఎంపిపి పాఠశాలలో వ్యాసరచన పోటీలు



గ్రంధాలయ వారోత్సవాలలో పాల్గొన్న విధ్యార్థినీ విద్యార్థులు

**నల్లచెరువు, నవంబర్ 18, ప్రభాతవార్త**

56వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపిపి పాఠశాల నందు శనివారం గ్రంధాలయ అధికారి ప్రసాద్‌నాయక్ ఆధ్వర్యంలో విధ్యార్థినీ విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20వ తేది వరకు గ్రంధాలయ వారోత్సవాలు జరుగుతాయని, ఇందులో బాగంగానే పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రంధాలయ వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన, డిజిటల్ లైబ్రరీ గురించి రాతపరీక్షలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పరీక్షలలో ప్రతిభ కనబర్చిన వారికి ఈ నెల 20వ తేది ముగింపు రోజు బహుమతులు ప్రదానం చేయడం జరుగుందన్నారు. ప్రతి ఒక్క విధ్యార్థి పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటాలని, విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందిచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తులసీశ్వర్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, రమణారెడ్డి



మాట్లాడుతున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురం అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

తెదేపా పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. క్లస్టర్ వారిగా ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 8 వరకు సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ పరిశీలకుడు రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ఉదృతంగా చేపట్టామని, నగరంలో అనేక ఓట్లను తొలగించారని వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు. పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికీ ప్రచారం చేసి, ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందించాలని, అలాగే గత ఐదు సంవత్సరాల కాలంలో మనము చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలపాలని, జనసేన నాయకులతో కలిసి సమన్వయం చేసుకొని వెళ్లాలన్నారు. క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో కలిసి పని చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, మారుతికుమార్‌గౌడ్, డిఫ్ నాగరాజు, సరిపూటి రమణ, మార్కెట్ మహేష్, పరిమి రాజారావు, ముక్తియార్, గుర్రం నాగభూషణ, వన్నూర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## నగరంలో అధ్వానంగా రోడ్డు

- టిడిపి-జనసేన ఆధ్వర్యంలో నగరంలో రోడ్డు పరిశీలన



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

నగరంలో రోడ్డు గుంతల మయంగా మారి అధ్వానంగా ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇవి నిదర్శనమని టిడిపి–జనసేన నాయకులు పేర్కొన్నారు. శనివారం రద్రంపేటలో గుంతలమయంగా మారిన రోడ్లను పరిశీలించి అక్కడే నిరసనలు పారు. కమిషన్ల ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నగర అధ్యక్షుడు మారుతికుమార్‌గౌడ్, జనసేన ఇన్‌చార్జ్ వరుణ్, రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, గాజుల ఆదెన్న మాట్లాడుతూ.. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడి పోయిందని, నగరంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణించడానికి ఇబ్బందికరంగా మ ఆరిందని, కనీసం రోడ్ల గుంతలు పూడ్చ లేని దుర్భర పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి టీడీపీ జనసేన సంయుక్త అభ్యర్థిని గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నటేష్‌చౌదరి, బంగి నాగ, సరిపూటి రమణ, గోపాల్‌గౌడ్, రుద్రం పేట ఎస్ఎం.బాసా, ముక్తియార్, పోతుల లక్ష్మినరసింహులు, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, సంగా తేజశ్విని, జనసేన నాయకులు పెండ్యాల శ్రీలత, బాబురావు, జయరామిరెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

## మైనర్లపై దారుణాలు అడ్డుకోవాలి

- పెద్దల ఇళ్లల్లో అధికంగా జరుగుతున్నాయి.. సాకే హరి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సాకే హరి

పేదరికమే వారి పాలిట శాపంగా మ ఆరుతోందని బతుకు మీద ఆశతో పెద్దల ఇళ్లల్లో పనికి కుదిరితే నరకం చూపిస్తున్నారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆవేదన చెందారు. శనివారం నగరంలోని రెవెన్యూ కాలనీకి చెందిన మైనర్ బాలిక నరక యాతనకు గురై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బాలికను సాకే హరి పరామర్శించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. గోరంట్లకు చెందిన ముస్లిం బాలిక పేదరికం కారణంగా భార్య, భర్త ఇరువురు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరైన వారు ఇంటిలో పని మనిషగా పెట్టుకున్నారు. అమ్మాయిని అతి దారుణంగా వేదించడమే కాక శరీరం పుండలాగా గాయపర్చా రన్నారు. మైనర్లను పనిలో పెట్టుకోరాదని తెలిసినా కూడా వివిధ శాఖల్లోని అధికారులు, ధనవంతులు బాలికపై జరిగిన అఘాయిత్యం అసలు కారకులను లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఎంఎం బాషా, ఛాంద్‌బాషా, జేఏసి నాయకులు రవి, రామకృష్ణ పాతిమా పాల్గొన్నారు.

## తరిమెల ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా తేజశ్విని

**శింగనమల, నవంబర్ 18 ప్రభాతవార్త**



బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ తేజశ్విని

మండల పరిధిలోని తరిమెల ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ తేజశ్విని బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ ఫిర్దోషి పోస్టు గ్రాడ్యుయేట్ చేయడానికి వెళ్లడంతో ఆమె స్థానంలో డాక్టర్ తేజశ్విని బాద్యతలు స్వీకరించినట్లు డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆమె బదిలీపై అనంతపురం నుంచి తరిమెలకు వచ్చినట్లు తెలిపారు.

## గుడికట్ల సంబరాలు విజయవంతం చేయండి

- జిల్లా కురుబ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఉద్దాల భాస్కర్ (బాచి)

**శింగనమల, నవంబర్ 18 ప్రభాతవార్త**



నేడు జిల్లా కేంద్రంలో జరగనున్న కురుబ గుడికట్ల సంబరాలను విజయవంతం చేయాలని జిల్లా కురుబ సంఘం ఉపాధ్యక్షులు ఉద్దాల భాస్కర్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గతంలో జిల్లాలో ఎన్నడూ జరగనటువంటి పెద్ద కార్యక్రమం జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న కురుబలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ తరగతులు ప్రారంభం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, అధ్యయన కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురంలో రెండవ, మూడవ సంవత్సరాల డిగ్రీ సెమిస్టర్ల తరగతులు ఆదివారం నుంచి ప్రారంభమగునని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎ.శేషారెడ్డి ఒకప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 7382929602లో సంప్రదించాలన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం

- దొరల పాలనలో దోపిడీకి గురవుతున్న నిరుపేదలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీష్



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

**పామిడి, నవంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నియంతలా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ద్వజమెత్తారు. పట్టణంలోని షాదీఖానాలో శనివారం సిపిఐ కార్యదర్శి నాగరాజు అద్యక్షతన ఆపార్టీ మండల జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ తెలంగాణలో దొరల పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్న ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో నియంతృత్వ దోరణిని అవలంభిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పభుత్వానికి తగిన గుణపాఠం నేర్పటానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ది ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. అనంతపురం జిల్లా కరువు కాటకాలతో విలవిలలాడుతూ త్రాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డిఐజి స్థాయి ఉన్నతాధికారుల ద్వార వత్తిడి తసుకొస్తూ హంద్రీనీవా నీటిని పుంగనూరుకు తరలిస్తున్నప్పటికీ ఇక్కడి ఎమ్మెల్యేలు ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తుండటం దారుణం అన్నారు. రైతులను కరువు సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలంటూ ఈనెల 20వ తేది నుండి రెండ్రోజులు విజయవాడలో సామూహిక దీక్షలను చేపడుతున్నట్టు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, రహీమ్, రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్‌నాయక్, మహేష్‌నాయక్, రాము, రవీంద్ర, నాగరాజు, ఏఐవైఎఫ్ కార్యదర్శి అస్లాంఖాన్, మహిళా సమైఖ్య నాయకురాలు విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి మెడికో విద్యార్థి

**అనంతపురం, నవంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి**



ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రంలోని బుజ్‌లో క్రాంతి గురు శ్యాంజి కృష్ణ వర్మ ఖచ్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వం యువజన సర్వీసుల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయిలో జాతీయ సమైక్యత శిబిరాన్ని నిర్వహించనుంది. ఈ శిబిరానికి మన రాష్ట్రం నుంచి పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అందులో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాజ పోగు వెంకట సుబ్బారెడ్డి ఎంపికైనట్టు డాక్టరు వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టరు బాజ్జి, రిజిస్ట్రార్ డాక్టరు రాధికారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టరు కత్తిమణి వివేకానంద ఉత్తర్వులు పంపించినట్టు ప్రిన్సిపాల్ మాణిక్యరావు తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని అనేక బహుమతులను గెలుచుకుని రావాలని, వివిధ రాష్ట్రాల సాంస్కృతిక స్థితిగతులు, ఆహారపు అలవాట్లు జీవన విధానాలు ఈ భిన్నత్వంలో ఏకత్వం అనేక సమైక్యత శిబిరం ద్వారా విద్యార్థులంతా విశ్వమంతా ఒకే కుటుంబం మనమంతా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలన్న అవగతం అవుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన సుబ్బారెడ్డిని మెడికల్ కళాశాల అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టరు ఆరేపల్లి శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు పరదేశి నాయుడు అభినందించారు.

## విజిలెన్స్ అధికారు ముమ్మర దాడులు



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

**అనంతపురం, నవంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి మునిరామయ్య ఆదేశాల మేరకు శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో విజిలెన్స్ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ అధికారులు సిఐ సాయిప్రసాద్, మండల రెవెన్యూ అధికారులతో కలిసి తనిఖీ చేపట్టారు. అక్రమంగా రవాణా చేస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులైన ఆంజనేయులు, గుజ్జల రాజేష్, ప్రకాష్, వాహన యజమాని మహేష్‌లపై పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు కీలకం



జగనన్న ఆరోగ్య సురక్షలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు.

**అనంతపురం రూరల్,నవంబర్18 ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో రూరల్ మండలంలోని ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తు క్యాంపుకు వచ్చే ప్రజలకు బిపి,షుగరు టెస్టింగులు చేస్తు చేస్తు బిజీ బిజీగా విధులు నిర్వహించడంతో క్యాంపులో మిగతా కార్యక్రమాలు త్వరగా ముందుకు సాగుతున్నాయని క్యాంపుకు వచ్చే ప్రజలు తెలియజేశారు.

## నేడు ప్రపంచ కప్ ఫైనల్‌కు పిటిసిలో లైవ్ సిద్ధం

- అందరీకి ఉచిత ప్రవేశం

**అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 18,ప్రభాతవార్త**

భారత్,ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్‌ను అభిమానుల కోసం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు గోపినథ్‌రెడ్డి వెల్లడించారు.ఏడిసిఏ కార్యదర్శి కె.మధు ఆచారి,అనంతపురం మండల క్రికెట్ సంఘం అధ్యక్షుడు కె.భాస్కర్‌రెడ్డి,కార్యదర్శి టీవీ చంద్రమోహన్‌రెడ్డి,కోచ్ పి.శర్మస్ వలి తదితరులు స్థలాన్ని పరిశీలించారు.

## కూచ్ బెహార్ ట్రోఫీలో 5 వికెట్లు తీసిన ప్రదీప్‌రెడ్డి

**అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 18,ప్రభాతవార్త**



అనంతపురం ఆర్డీటీ గ్రౌండ్ నందు జరుగుతున్న ఆంధ్రా,తమిళనాడు బీసీసీఐ అండర్–19 మ్యాచ్‌లో ఆరంగేట్ర ఆటగాడు టి.ప్రదీప్ రెడ్డి 5 వికెట్లు సాధించాడు.తమిళనాడు మొదటి ఇన్నింగ్స్ 147.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 428 పరుగులు చేశారు.ఆంధ్రా 32 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేశారు.మరో రెండు రోజుల పాటు మ్యాచ్ కొనసాగుతుంది.

## ప్రజలందరి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి హిదయతుల్లా.



వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,నవంబర్18ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రజలందరి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.శనివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామంలోని సచివాలయం3 పరిధిలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి హిదయతుల్లా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది సందర్శించి బీపి, షుగర్, లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్య మంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ద వహించలేదని జగనన్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులు 408 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబ్‌బీ సాధిక్,వార్డు సభ్యులు,నాయకులు అక్కులప్ప, నాగరాజు,వడ్డే సుధాకర్,ముత్యాలు, డాక్టర్లు, సచివాలయ ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది,ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు, వలంటర్లీ, పంచాయితీ సిబ్బంది, పంచాయితీ కార్మికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు నియంత్రణపై అవగాహన ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

**నార్పల రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త**

పొగాకు నియంత్రణపై శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపిపి స్కూల్, ప్రాథమిక ఆరోగ్యం సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి, జిల్లా ఫ్లోరోసిన్ కన్సల్టెంట్ రామాంజినేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త అండ్ డిస్టర్ కమ్యూనిటీ మొబైల్ శ్రీరాములు, ప్రేమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాణాల గురించి తెలియచేశారు. పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి వివరంచి 18 సంవత్సరాలలోపు పిల్లలకు పొగాకు అమ్మకూడదన్నారు. బీడీ, సిగరెట్, గుట్కా, పాన్‌మసాలా, ఖైని, జరదా, పొగాకు వాడటం వల్ల అనేక రకాలైన రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ఊపిరితిత్తులు, గుండె సమస్యలు వచ్చే అవకాశం వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీలమ్మ, సికె రాయుడు, డి.మునిరెడ్డి, ఏఎన్ఎంలు, అశవర్కర్లు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

నగరంలో విస్తృతంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సాగుతోంది. శనివారం 18,20,1,2,4,43,37 డివిజన్లలో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ తెలుగుదేశం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను గురించి ప్రజలకు వివరించి, గ్యారెంటీ బాండ్లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో బంగి నాగ, చిర్రోళ్ల రామాంజినేయులు, అజీజ్, ముక్తియార , కృష్ణవేణి, కలంధర్, హసీనా బేగ్, రమేష్‌బాబు, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



మోటార్ వెహికల్ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల 9వ బ్రాంచిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి, మోటార్ వెహికల్ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నగరంలో విద్యార్థులు రోడ్డు భద్రత, మైనర్లు వ ఆహనాలు నడపడం వలన కలిగే ఇబ్బందులు గురించి తెలియజేశారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనను కలిగించారు. మైనర్లు రోడ్డుపై వాహనాలు నడపరాదు. అలా కాకుండా విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహన దారులు కూడా హెల్మెట్లు ధరించాలని నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్టు ధరించాలని న ఇయమిత వేగంతో వాహనాన్ని నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, అకాడమిక్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరుమలేసు, అకాడమిక్ డీన్ గంగాధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ చంద్రకళ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ బత్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 23 నుంచి విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం 3 డిసెంబర్ 2023 పురస్కరించుకుని విభిన్న ప్రతిభావంతులు అంధులు, మూగ, చెవిటి, శారీరక, మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 23న పిటిసిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏడి రసూల్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఆటల పోటీలు ఉదయం 10 గంటల న ఉంచి నిర్వహించబడును. గెలుపొందిన మొదటి, రెండవ స్థానాల విజేతలకు బహుమతుల ప్రధానం చెయ్యడం జరుగుతుంది అన్నారు. కావున అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఆటల పోటీలలో పాల్గొనదలచిన వారు ఈ నెల 23న పిటిసిలో ఉదయం 9:00 గంటలకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

04ATP13_04ATP13.qxd 18-11-2023 PM 10:26 Page 1



# పార్టీను మళ్లీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయండి..!

**-ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ -పెద్ద కౌకుంట్లలో వివిధ క్లస్టర్ల ఇంచార్జుతో సమావేశం**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త**

నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, బూత్ ఇంచార్జ్‌లు తెలుగుదేశం పార్టీ తెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పనిచేయాలని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ సూచించారు. మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్ద కౌకుంట్లలో శనివారం ఉరవకొండ మండలంలోని వివిధ క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మరో 100 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని ఆలోపే క్షేత్రస్థాయిలో పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టీడీపీ-జనసేన రూపొందించిన ఉమ్మడి మినీ మ్యానిఫెస్టోపై విస్తృతంగా ప్రచారంచేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఓటర్ల జాబితాలో బూత్ పరిధిలో ఏవైనా ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారా, అనర్హులను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చారా అన్న అంశాలపై నిఘా పెట్టాలన్నారు. భవిష్యత్తుగా గ్యారెంటీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉమ్మడి మ్యానిఫెస్టోలోని ప్రధానమైన 11 అంశాలు మహిళల కోసం మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, రైతుల కోసం అన్నదాత పథకం, యువత కోసం యువగళం, సౌభాగ్య పథం, ఉచిత ఇసుక విధానం, ఏపీకి అమరావతి ఒకటే రాజధాని, కనీస వేతనాల పెంపు లాంటి వాటికి ప్రచారం కల్పించాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సూచించారు.

# అభివృద్ధి అంటే గుంతల రోడ్లా..

**- గతుకులు పూడ్చలేని ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి - టిడిపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి**



గుంతల రోడ్డుపై నిరసన తెలుపుతున్న టిడిపి, జనసేన నాయకులు

**పెనుకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త**

అభివృద్ధి అంటే గుంతల రోడ్లా.. అంటూ శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి ఎద్దేవా చేశారు. శనివారం రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా నిరసనలు చేపట్టాయి. అందులో భాగంగా పట్టణంలోని కోనాపురం రోడ్డుపై బికె ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాలలో ఈ రోజు గుంతల రోడ్లపై తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టాయన్నారు. పట్టణంలో కోనాపురం రోడ్డు అధ్వానంగా ఉందని, ఈ రోడ్డు కోనాపురం, కొండా పురం, మంగాపురం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రైల్వే స్టేషన్లకు దారి అని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు శంకర్‌నారాయణ ఇ ంటికి సమీపంలో ఉన్నా దీన్ని పట్టించుకొన్న పాపాన పోలేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెనుకొండ నియోజకవర్గంలో దాదాపు 500 కిలోమీటర్ల సిమెంట్ రోడ్డు వేశారని తెలిపారు. ఈ జగన్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో రోడ్లు ఆధ్వానంగా ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి కాలవాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీలను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త కుమార్, టిడిపి నాయకులు రవిశంకర్, సిద్దయ్య, సిద్దలింగప్ప, రొద్దం నరసింహులు, చిన్న వెంకటరాముడు, కేశవయ్య, హుజూర్, వార్డు కౌన్సిలర్లు గిరి, గీత హనుమంతు, రఘువీరా చౌదరి, రామలింగ, సంజీవ రెడ్డి, కన్నాస్వామి, లక్ష్మీనారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, విజిపాలెం శ్రీనివాసులు, బోయ అనిల్‌కుమార్, చంద్రకాంతమ్మ, బేబి, ఆది, శంకర్, హరికృష్ణ, గుట్టూరు నాగరాజు, వాజిద్, సయ్యద్, భాస్కర్‌రెడ్డి, శివశంకర్, చంద్రమౌళి, శరత్, మహ్మద్, షిప్ ఫారం శీనా, తిరుపతయ్య, జనసేన నాయకులు మహేష్, లోకేష్, సురేష్, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని విస్మరించిన జగన్

**- రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానం - ప్రభుత్వ, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం - మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, నవంబర్ 18 ప్రభాతవార్త**

అనేక రకాల హామీలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అభివృద్ధిని విస్మరించారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని కోనేరు సర్కిల్‌లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో అనేక రకాల హామీలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ హామీలను విస్మరించి అభివృద్ధిని మరిచి పోయారని ఎద్దేవా చేశారు. అభివృద్ధిలో భాగమైన రోడ్లు ఒకసారి గుర్తు చేసే చూపే విధంగా ఇరు పార్టీల ఆధ్వర్యంలో మొదటిగా చేస్తున్న కార్యక్రమం అన్నారు. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే ప్రజా సమస్యలను అభివృద్ధిని పూర్తి స్థాయిలో విస్మరించారని దుయ్యబట్టారు. గాండ్ల పెంట, ఎన్‌పికుంట, రహదారి అధ్వానంగా ఉందని 15 రోజుల్లోపు సమస్యను పరిష్కరించకుంటే రోడ్డుపైనే బైఠాయించి వంటా వార్పు కార్యక్రమంచేపడుతామని హెచ్చరించారు. స్థానికంగాఉండే సమస్యలపై పోరాటాలుచేస్తామన్నారు. ఆరెండు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజెప్పి, రహదారి పూర్తియ్యేవిధంగా ఒత్తిడి తీసుకొస్తామని, అప్పటికీ నిర్మాణ పనులు చేపట్టకుంటే పార్టీ అధికారంలో చేపట్టిన తర్వాత మేమే వేయిస్తామన్నారు. ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ఉమ్మడి కార్యచరణ కింద ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్ మాట్లాడుతూ.. గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో వైఫల్యంచెందారని ఆరోపించారు. ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు టిడిపి, జనసేన పార్టీల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి, నిరసన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్‌లను బెల్ కంపెనీకి పంపిస్తాం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 18 ప్రభాతవార్త**

ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమంలో రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్‌లను బెల్ కంపెనీకి త్వరలో తిరిగి పంపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాంపౌండ్‌లోని ఈవిఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 16వతేదీ నుండి ఈ నెల 9వతేదీ వరకు ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇందులో 89బ్యాలెట్ యూనిట్స్, 82కంట్రోల్ యూనిట్స్, 218 వివి ప్యాట్స్‌లు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమంలో రిజెక్ట్ యూనిట్స్ వున్నాయన్నారు. రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోట్ యూనిట్స్, వివి ప్యాట్స్‌లను స్కాన్ చేసి బెల్ కంపెనీకి పోలీసు బందోబస్తుతో తిరిగి పంపించడం జరుగుతందన్నారు. గోడౌన్‌లో పటిష్ట బందోబస్తుతో ఈవిఎంలను భ ద్రపరచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఒ గ్రంధి వెంకటేష్, తహశీల్దార్ బాలకి షన్, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధిమసూద్‌వలి, కాంగ్రెస్ ప్రతినిధి ఎంఎండి ఇమాంవలి, శర్మాస్, వైసిపి ప్రతినిధి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ఈవిఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# తెదేపా దొంగ ఓట్లను సృష్టించి వైసీపీపైనే ఆరోపణలు చేస్తోంది... ప్రభుత్వ విప్ కాపు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

**బొమ్మనహాళ్, నవంబర్ 18 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం దొంగ ఓట్లను సృష్టించి వైయస్ఆర్ పార్టీ పైనే ఆరోపణలు చేస్తోందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని అర్అండ్‌బి అథితిగృహంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోటీ చేస్తున్న కుప్పం నియోజకవర్గంలో దాదాపు 60వేల దొంగ ఓట్లు ఉండేవని ఆఓట్లే లేకపోతే చంద్రబాబునాయుడు కుప్పంలో కూడా ఓడిపోయే వారని, ఈ సారి ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు ఓడిపోతాడని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 9వేల బోగస్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని, 2019ఎన్నికల సందర్భంలో దాదాపు 29వేల బోగస్ ఓట్లు ఉండేవని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దొంగ ఓట్లు ఎక్కించిన వారినే ఎక్కించి మళ్లీ తమ పై ఆరోపణలు చేస్తారని, ఈ సారి చంద్రబాబును ఎట్టిపరిస్థితుల్లో కూడా కుప్పంలో ఓడిస్తామని ఆయన సవాల్ విసిరారు. బోగస్ ఓట్లు లేకుండా రాష్ట్రంలో నిజాయితీగా ఎన్నికలు జరిగితే మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు 175స్థానాలకు 175స్థానాలు గెలుస్తామని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్‌స్కాంలో కంటి ఆపరేషన్ చేయించుకోవాలని మధ్యంతర బెయిల్ పొంది మళ్లీ 28వ తేదీజైలుకు వెళ్లాల్సి వస్తుందని రకరకాల అనారోగ్య కారణాలను ప్రస్తుతం చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. బిఎన్‌హళ్లి నుండి కలుగోడు వరకు నాలుగు కోట్ల 30లక్షలు మరియు కణేకల్లు మండలంలో రోడ్డు పనులఉ చేయడానికి నాలుగు కోట్ల 33లక్షలఉ మంజూరు కాగా ఈ రోజ పిలిచారని త్వరలో అ రోడ్డు పనులు చేయడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు శ్రీనివాసులు, కన్వీనర్ కాంతరెడ్డి, మాధవరెడ్డి, కేపిదొడ్డి సర్పంచ్ రమేష్, ఉమేష్, కౌన్సిలర్లు గోవిందరాజులు, ఫకృద్దీన్, మల్లికార్జున, కాంతారెడ్డి, బిటిపి గోవిందు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

**- ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి, డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ పిహెచ్‌సిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, నవంబర్ 18 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. సచివాలయ పరిధిలో హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారని, మున్సిపాలిటీ పరిధిలో నాలుగు వైపులా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అర్హతకలిగిన డాక్టర్లను నియమించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆరోగ్య కేంద్రాలను అత్యాధునిక వసతులతో కూడిన నిర్మాణపు పనులు చేపడుతున్నామన్నారు. పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ వైద్య రంగానికి పెద్ద పీట వేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరొక అడుగు ముందుకు వేసి పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, కమిషనర్ శ్రీహరిబాబు, వైకాపా పట్టణ అధ్యక్షులు జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతం నందీశ్వరుని గ్రామోత్సవం

**- గ్రామోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**




గ్రామోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , ప్రతిష్ఠించనున్న నందీశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 18 ప్రభాతవార్త**

పట్టణంలో నందీశ్వరుని గ్రామోత్సవం శనివారం వైభవోపేతంగా జరిగింది. ఈ కార యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద దాదాపు 11 అడుగుల భారీ నందీశ్వరుని విగ్రహాన్ని నూతనంగా ప్రతిష్ఠించనున్నారు. ఈ విగ్రహాన్ని ఆళ్లగడ్డలో తయారు చేయించి తాడిపత్రికి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ నుండి నందీశ్వరుని గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ముందుగా అర్చకులు నందీశ్వరున్ని వుంచిన లారీ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం ఆద్యంతం మేళతాళాలు, డప్పువాయిద్యాలు, బాణసంచా, చెక్కభజనల మధ్య కోలాహలంగా సాగింది. గ్రామోత్సవంలో వృషభాల ప్రదర్శన అందరిని విశేషంగా అకట్టుకుంది. గ్రామోత్సవంలో నందీశ్వరునిపై పురప్రజలు పూలవర్షం కురిపిస్తూ తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా పలువురు భక్తులు నందీశ్వరునికి టెంకాయలు సమర్పించారు. ఈ గ్రామోత్సవం ఆర్టీసి బస్టాండ్ నుండి పోలీసుస్టేషన్ సర్కిల్ మీదుగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వరకు సాగింది. ఆదివారం ఉదయం 9.43 గంటలకు నందీశ్వరుని విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణగావించనున్నారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీఛైర్మెన్ పివిఎస్ ఆంజనేయులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, రవిశర్మ, మహేష్‌శర్మ, ఆలయ సిబ్బంది, శివస్వాములు, అయ్యప్పస్వామి మాలదారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రాలకు కార్తీక మాస శోభ... పోటెత్తిన భక్తులు






మల్లేశ్వర స్వామి దేవాలయ దృశ్యం

**కంబదూర్,నవంబర్ 18,ప్రభాతవార్త:**

కార్తీకమాసం సందర్భంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలడుతున్నాయి. కంబదూరు మండల కేంద్రంలో చోళుల కాలం నాటి నిర్మితమైన పురాతన శ్రీ కమలమల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకోని నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ప్రత్యేకంగా కార్తీక దీపాలు వెలిగించడం, ఆలయంలో పుష్పాలంకరణచేయడం సాంప్రదాయంగా అలరారుతున్నది. నెలరోజులపాటు నిర్వహించే కార్తీక మాసం పూజల్లో భాగంగా ప్రతి రోజు ఒక కుటుంబం మల్లేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రలు సమర్పించడం పూజలు చేయడం కంబదూరులో ఆనవాయితీగా పేర్కొంటారు. గ్రామ పెద్దలు, భక్తులు, పూజకు ముందు కార్తీక పురాణ కథలు చదివి స్వామి వారికి అభిశేక పూజలు చేయడం ఈ ఆలయంలో పూర్వం ఆచారంగా వస్తోంది. ఆలయంలో కార్తీమాసంలో దీపాలు వెలిగిస్తే కోరికలు నెరవేరుతాయని ఇక్కడ భక్తుల విశ్వాసం. కార్తీక మాసంలో స్వామి వారిని దర్శించుకోవడానికి ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం. స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# పంచ లింగాల ఆలయంను.. ప్రభుత్వ జాబితాలో నమోదుకు మోక్షం ఎన్నడో..?

**- కనుమరుగవుతున్న కళా సంపద - కళాహీనంగా, నిరాదరణ నీడలో నెలకొన్న ఆలయం - ఎంతో ఘనమైన ఘన చరిత్ర కలదు**
**- పట్టించుకునే వారు లేక ఆలన పాలన కరువు - కళ్యాణి చాళుక్యులు, చోళ రాజుల హయాంలో గుడి నిర్మితం.. - ఆలయం పాడు కాకుండా పరిరక్షించండి - కళా సంపదను కనుమరుగు కాకుండా కాపాడండి - నాలుగు జ్యోతిర్లింగాలునే ప్రతిష్ట**

**కుందుర్పి, నవంబర్ 18 ప్రభాతవార్త**

జిల్లా స్థాయిలో ప్రసిద్ధి గాంచిన ఐదు లింగాల ఆలయాన్ని ప్రభుత్వ పరిధిలోని జాబితాలోకి చేర్చడానికి ఇంకా సమయం ఎన్నడో మోక్షం అని ఆ గ్రామవాసులు, పలువురు భక్తాదులు భావిస్తూ బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అనంతపురం జిల్లా కళ్యానదుర్గం తాలూకాలోని కుందుర్పి మండల పరిధిలోని మలయనూర్ గ్రామంలో అలనాటి రాజుల కాలంలో పంచలింగాల ఆలయం నిర్మితమైంది. ఈ ఆలయం దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధి గాంచినదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. క్రమంలోనే ఆనాడు దండకారణ్యంలో ఈ నేలపై నడియాడిన పాండవుల రాజుల హయాంలో ఒకే రోజులోగా సుందరమైన ఆలయం కళ్యాణ చాళుక్యులు చోళ రాజుల పాలనలో నిర్మితమైంది. మలయనూరులో ఒకే రోజులోగా ఐదు లింగాలు గుడి వెలసడానికి లక్ష్యం కాగా, సమయపాలన ముగిసినందున నాలుగు లింగాలను అప్పట్లో ప్రతిష్టించారు. తద్వారా ఐదో లింగం, ఆలయం అమలుకు నోచుకోలేదు. ఆలయానికి ఎంతో ఘనమైన అపార ఘన చరిత్ర కలదు. ఈ ఆలయంలో కళా సంపద అంతయు రానురాను కనుమరుగవుతుంది. ఈ వారసత్వ కళా సంపదను పరిరక్షణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాగా నిరాధారణన ఈడలో ఈ ఐదు లింగాల ఆలయం మగ్గుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఆలయ పరపిరక్షణను ప్రభుత్వం కానీ, రాష్ట్ర పర్యటక శాఖ, ఆ శాఖ అధికారులు కానీ పట్టించుకునే వారు లేక పోగా ఆలన పాలన కరువైందని ఆ గ్రామస్తులు, ఆద్యాత్మిక చింతన వాదులు వ్యాఖ్యానించారు. దీంతో కళాహీనంగా ఆలయం నెలకొంది. ఎంతో అపారమైన ఘన చరిత్ర కలిగిన ఆలయంను భావి తరాల దృష్ట్యా పాడుకాకుండా పరిరక్షించాలని ఆ గ్రామస్తులు జిల్లా, రాష్ట్ర వాస్తు శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. తద్వారా పలు నెలలు క్రితం జిల్లా పురావస్తు శాఖ అధికారి రజిత ఈ ఆలయానికి సందర్శించారు. కాగా పురావస్తు శాఖ అధికారి అప్పట్లో మీడియా ఎదుట మాట్లాడినది. పురావస్తు శాఖ ప్రభుత్వ పరిధిలోకి ఈ దేవాలయం తీసుకెళ్తామని, పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ ఆలయం చాలా అద్భుతంగా ఉందని ఏడి రజిత ప్రశంసించారు. ఐదు లింగాల ఆలయాల్లో ప్రతిష్టించిన జ్యోతిర్లింగాలను కళాత్మకంగా ఉట్టిపడేలా శిల్పులు శోభాయమానంగా చెక్కిన నంది విగ్రహాలను గుప్తనిధుల ముసుగులో ధ్వంసం చఏశారు. అప్పటి నుంచి ఆలయం అసాంఘ్రుక కార్యకలాపాలను అడ్డగా మారింది. ఆలయం అమలుకు నోచుకొని దేవాలయంను అపరిశుభ్రతతో పేరుకు పోయింది. అయితే కుందుర్పి రుషి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం విద్యార్థులు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో శుభ్ర పరిచారు. అనంతరం భక్తాదులు ఆర్థిక వితరణతో విద్యుత్ దీపాలు అలంకరించారు. అర్చకుడు లక్ష్మీకాంత్‌చే నిత్య పూజా కార్యక్రమం చేపట్టారు. ఆలయం స్థలం హద్దులు కొలతలను రికార్డులను గుర్తించారు. ఈ హామీ అనేక నెలలు గడిచి వెళ్లిన నేటికీ పురావస్తు శాఖ కమిషనర్ హామీని అమలుకు నోచుకోకపోవడం గమనార్హం. జిల్లా పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజితను విలేకరులు చరవాణిలో వివరణ కోరగా, ఆ శాఖ విజయవాడ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ అధికారికి అయిదు లింగాల ఆలయం ప్రభుత్వ జాబితాలో నమోదు చేయడానికి ప్రతిపాదనలను సిఫార్సు చేసి పంపామని, ఆరవై రోజుల్లో నమోదుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఏడి తెలిపారు.



పంచ లింగాలు ఆలయం



# ప్రశాంతి నిలయంలో ప్రారంభమైన మహానారాయణ సేవ



మహా నారాయణ సేవను ప్రారంభిస్తున్న ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 18, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో అన్నప్రసాదాల పంపిణీ చేపట్టారు. శనివారం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీఆర్.జె.రత్నాకర్, ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 24వ తేది వరకు ఈ మహనారాయణసేవ కొనసాగనుంది. మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో మహిళలకు, పురుషులకు ఏర్పాటుచేసిన వేరువేరు కౌంటర్ల నందు ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. పురుషులకు 12 కౌంటర్లు, మహిళలకు 12 కౌటర్ల చొప్పున ఏర్పాటు చేశారు. ఎన్నివేలమందికైనా ఈ భోజన వసతి ట్రస్ట్ ఏర్పాటుచేస్తోంది. రుచికరమైన భోజనంతోపాటు ప్రసాదంకూడా పంపిణీ చేయనున్నారు. ఈ కౌంటర్ల నందు ఎవరికీ ఏ ఇబ్బందులు కలగకుండా సత్యసాయి సేవాదళ్ సభ్యులు తగిన సేవలు అందిస్తున్నారు. ఎక్కువ మంది భక్తులు, పర్యటకులు ఈ వారం రోజుల పాటు ఇక్కడే భోజనం చేసే విధంగా ట్రస్ట్ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ప్రతి యేటా సత్యసాయి జయంతివేడుకలలో ఈఅన్నదాన కార్యక్రమం ఒక భాగంగా నిలిచింది. బయట వారే కాకుండా పుట్టపర్తి సమీప గ్రామాల ప్రజలు కూడా ఇక్కడికి వచ్చి భోజనం చేసి వెళుతుంటారు. ఈ భోజనాన్ని బాబా ప్రసాదంగా స్వీకరిస్తారు.

**8రోజుల పాటు ఉచిత మెడికల్ క్యాంప్ :** సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అమెరికాకుచెందిన వైద్యనిపుణులబృందం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో 62మంది వైద్యనిపుణుల బృందం ఈ నెల 18వ తేది నుండి 25వ తేది వరకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నార్తవన్ బ్లాక్ దగ్గర ఉచిత వైద్యసేవలు అందించనున్నారు. ఐసియు, ఆప్తమాలజి, కార్డియాలజీ, క్యాన్సర్, డెర్మటాలజీ, పల్మనరీ, గైనకాలజీ, ఫిమేల్ ఓపిడిలు, ఆర్థోపెడిక్, సైక్రియాట్రి మరియు ఇతరాత్ర సేవలను ప్రత్యేక వైద్యనిపుణులచే అందరికీ అందించడం జరుగుతుందని తెలియజేశారు. చేతికర్రలు, కంటిఅద్దాలు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు.